

# జీవిత మకరందం

ఆదూరి వెంకట సీతారామ మూర్తి

తూరుపు కొండ మీంచి తొంగి చూసి, బద్ధకంగా ఆవలించిన సూరీడు కొండ అంచు మీద నిలువెత్తున నిల్చుని అప్పటికి గంటయింది. రెండోమారూ మూడో మారూ కూడా ఇళ్లెక్కి కూతలు కూసేసి, 'మా సైరన్లు మేం ఇచ్చేశాం ఇక మీరు పన్లు చేసుకోడమే తరువాయి' - అంటూ తమ తమ వ్యాపకాల్లో పడిపోయాయి కోళ్లన్నీ.

'ఎన్ని సైరన్లు కూసినా ఏముం దీ బతుకులు ఎదుగా బొదుగా?' అనుకున్న 'పనిగండం' కార్మికుడిలా మంచం మీద అట్నించిటు తిరిగి పడుకున్నాడు ముప్పయ్ అయిదేళ్ల కిరణ్.

ఆరోగ్యానికి కోడిగుడ్డు ఎలా దోహదపడుతుందో విన్నవించే ప్రకటనను పేపర్లో చదివి, ఎదురింటి వారి కోడి వంక చూస్తూ దాని జీవితాన్ని ఊహిస్తూ వీధి వాకిట్లో కూర్చున్నాడు శివరామయ్య. అప్పటికే స్నానం ముగించి పూజ కోసం పూలు కోస్తోంది పార్వతమ్మ. ఆవిడ గారు శివరామయ్య గారి ధర్మపత్ని.

వంటింట్లో అత్త గారికి కావల్సిన సామాన్లు అమర్చిపెట్టి వడ్రంగి రంపంతో దూలాన్ని కోస్తున్న శబ్ద మొస్తుంటే పడక గది వైపు నడిచింది అరుణ.

"ఇదిగో - ఏమండోయ్! రా త్రల్లా పెట్టిన ఆ గురక చాలును గానీ ఇక లేవండి" అంది భర్తను నెమ్మదిగా తట్టి లేపుతూ.

"అబ్బా! కాస్సేపు పడుకోనిద్దూ" అంటూ మరో వైపు తిరిగి పడుకున్నాడు కిరణ్.

"పొద్దున్నే లేప మన్నారు గ దండీ? నిన్న రాత్రి చెప్పింది అప్పుడే మర్చిపోతే ఎలా?" అంది.

ఆ మాటలకు చటుక్కున లేచి, ఆవలిస్తూనే మంచం మీద కూర్చున్నాడు కిరణ్.

రేడియోలోంచి సంస్కృతంలో వార్తలు వినిపిస్తున్నాయి.

"ఉదయాన్నే లేపమంటే ఇప్పుడా లేపేదీ? అంటూ మంచం దిగి, ఫేను కట్టేసి, అలా ముందు గదిలోకి వెళ్లి రేడియో కట్టేశాడు. ఐదు నిముషాల్లో దంతధావనం కానిచ్చి వచ్చి అరుణ ఇచ్చిన కాఫీ తాగుతూ,

"నీ కెలాగూ వార్త లంటే ఎలర్జీ కాబట్టి ఈ పది నిముషాల్లో ఏదేనా పని చేసుకునిరా. నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అన్నాడు రేడియో పెడుతూ.

భర్త వంక అదోలా చూసి; "ముఖ్యమైన సంగతైతే ఇప్పుడే చెప్పండి. వార్త లెప్పుడు వచ్చేవే" అంటూ రేడియో ఆపేసి, అతని కెదురుగా కూర్చుంది అరుణ.

"అయితే విను - నే నీ రోజు నించీ మ నింట్లో ఓ చిన్న పొదుపు ఉద్యమాన్ని మొదలు పెట్టా లనుకుంటున్నాను" అన్నాడు కిరణ్.

"కూడబెట్టిన వారు మేడలు కడతారు - ఆ మేడలు మా 'ఓహో' సిమ్మెంటుతోనే కడతారు... ట్రింగ్.. ట్రింగ్.." అంటూ ఎడ్వర్టయిజ్‌మెంటు మోడల్‌లో అని, లేవబోయింది అరుణ.

"ముందు నేను చెప్పేది వింటావా, వినవా?" సీరియస్‌గా ముఖం పెట్టేడు కిరణ్.

"చెప్పండి - అందుకేనా మహాశయా లేస్తూనే ఫేనూ, రేడియో ఆపేశారూ?" అంటూ కూర్చుంది.

అవు నన్నట్లు తలూపేడు కిరణ్.

"ఉదయం రేడియో స్టేషన్ తెరవకముందే రేడియో పెడితే మళ్లీ.. ప్రసారం సమాప్తం అని - కీ మనే వరకూ ఎవరు విన్నా వినకపోయినా అది మోగుతూనే ఉంటుంది. ఇక ఫేను - ఎప్పుడో గదు లూడ్చే టప్పుడు తప్ప అది నిరంతరం తిరుగుతూనే ఉంటుంది. కరెంటు బిల్లు చూస్తే కళ్లు తిరుగుతున్నాయి" అన్నాడు.

"మరి కొన్ని సుఖాలు కావా లనుకుంటే ఖర్చు తప్పదు. అయినా ఈ మధ్య మీ కరవు భత్యం పెరిగిం దన్నారు కదూ?" అమాయకంగానే అడిగింది.

"బాగానే ఉంది - నిత్యం పెరుగుతున్న ధరలకూ, ఎప్పుడో పెరిగే కరవు భత్యానికీ ముడిపెట్టుకుని మనం ఖర్చులు పెంచుకుంటూపోతే అయినట్టే" అన్నాడు కిరణ్ చిరాగ్గా.

"ఏంవి టీ.. పొద్దున్నే.." అంటూ రానే వచ్చింది పార్వతమ్మ.

"ఏం లేదత్తయ్యా, ఈ రోజు నించీ మనమంతా పొదుపు చేసి ఖర్చులు తగ్గించాలిట - రేడియోలూ, ఫేన్లూ వాడిక తగ్గించాలట" అంది అరుణ.


"అవునుట్రా" అన్నట్లు కొడుకు వంక చూసింది పార్వతమ్మ.

"అవు నమ్మా - ముందుగా మే మిద్దరం మాకు సంబంధించిన ఖర్చులు తగ్గించా లనుకున్నాం" అన్నాడు కిరణ్ అరుణ వంక చూస్తూ.

"చెప్పండి మరి! ఇంకా ఏ వేం ఖర్చులు తగ్గించుకోవాలో" అంది అరుణ ఉక్రోషంగా.

"వెరీ గుడ్! విను. ఈ రోజు నించీ బంధువుల ఇళ్లకీ, స్నేహితుల ఇళ్లకీ తరుచూ ఆటోల మీద వెళ్లిరావడం తగ్గించేయాలి. పెట్రోలు ధర ఆకా

# గడ్డం ఎందుకు పెంచుతారు ?



**బర్మాలోని** ఒక కోర్టులో వాదోప వాదాలు జరిగాయి. జడ్జి వాదోపవాదాలు పూర్తిగా విన్నారు. బోనులో నిలబడి ఉన్న స్త్రీని ప్రశ్నించారు జడ్జి- "ఈ విడాకులు నీ కిష్టమేనా?" అని. "మోటుగా ఉన్న ఆ గడ్డం తీసేస్తే ఆయనతో కాపురం చెయ్యడానికి నా కెలాంటి అభ్యంతరమూ లేదు" అని నిక్కచ్చిగా బదులు చెప్పిందామె.

వెంటనే ఆయన వైపు తిరిగి - "ఏమండీ! మీరు ఏమంటారు?" అని భర్తను ప్రశ్నించారు జడ్జి. "ఈ గడ్డం తియ్యడానికి ససేమిరా ఒప్పుకోను" అని కచ్చితంగా చెప్పాడు భర్త! "పైగా నా భార్య కంటే నాకే గడ్డమే ముఖ్యం" అని తేల్చేశాడు. చివరకు వాళ్లిరువురికీ విడాకులు మంజూరు చెయ్యక తప్పలేదు. ఇంతకీ ఆ భర్త వయస్సు అరవయ్యేళ్లు. పైగా గడ్డం కోసమే అంతకు ముందు అయిదుగురు భార్యలకు విడాకులిచ్చా డాయన.

పూర్వ కాలంలో కూడా గడ్డం వల్ల ప్రజలు మక్కువ చూపేవారని చరిత్ర చెబుతోంది. పూర్వపు సైనికులకు, నావికులకు, బ్రిటిష్ హీరోలకు గడ్డం తప్పనిసరిగా ఉండేది.

"ఓల్డ్ టెస్టమెంట్" ను బట్టి అబ్సాలమ్ గడ్డం బరువు 30 ఔన్సులుందని తెలుస్తోంది. అబ్రహాంకు కూడా గడ్డం ఉండేది. పూర్వపు రాజులు ఈజిప్టులో గడ్డం, మీసం లేకుండా "క్లీన్ షేవ్ " చేసుకునేవారు. కానీ కొందరు ఈజిప్టు రాజులు శిలా ఫలకాల మీద తమ బొమ్మలు చెక్కించుకునేప్పుడు గడ్డం ఉన్నట్లు చెక్కించుకున్నారు.

ఎలిజబెత్ రాణీ కాలంలో గడ్డానికి ఎక్కువ ప్రాముఖ్యం ఉండేది. గడ్డాన్ని దువ్వి, సెంటు రాసేవారు. సర్ వాల్టర్ ర్యాలీ, సర్ ఫ్రాన్సిస్ డ్రాక్, ప్రఖ్యాత రచయిత షేక్స్పియర్ మొదలైన వారు గడ్డం పెంచిన ప్రముఖులే! విప్లవకారుల్లో కూడా గడ్డాన్ని అభిమానించిన వా రున్నారు. కారల్ మార్క్స్, లెనిన్, ట్రాక్స్కీ, బుల్గానిన్, కాస్ట్రో మొదలైన వారు ఈ కోవకు చెందినవారే. "గడ్డం మేధకు చిహ్నం" అని కొందరంటారు.

"గడ్డం గీసుకునే సమయాన్ని పొదుపు చేయటానికే చాలా మంది గడ్డం పెంచుతారు" అని మరి కొందరంటారు. "ముఖానికి అదనంగా కొంత కళను సమకూర్చుకోవడానికే గడ్డం పెంచుతారు" అని ఇంకొంద రంటారు. ఏది ఏమైనా గడ్డం పెంచడం మాత్రం అనేక దేశాల్లో చెప్పుకోదగ్గ ఫేషన్.

బెర్నార్డ్ షాను ఎవరో ప్రశ్నించారు. "మీరు గడ్డం ఎందుకు పెంచుతున్నారు?" అని. దానికి సమాధానంగా - "ఒకసారి నేను మా తండ్రి గారి ఒడిలో కూర్చున్నాను. అప్పుడు ఆయన గడ్డం గీసుకుంటున్నారు. అప్పుడు నా వయస్సు అయిదు సంవత్సరాలు. ఆయన్ను చూసి మీరు ఎందుకు గడ్డం గీసుకుంటున్నారని ప్రశ్నించాను. వెంటనే ఆయన నా మొహంలోకి ఒక్క నిమిషంపాటు చూసి, రేజర్ అవతల పారేశారు. ఆ రోజు నుంచి ఆయన గడ్డం గీయలేదు. నేనూ అంతే!" అని చెప్పాడు నవ్వుతూ.

అభిరుచిని బట్టి గడ్డాన్ని అనేక రకాలుగా అందంగా పెంచవచ్చు. గడ్డం, మీసం కలిపేస్తారు కొందరు. గడ్డం ఎంత వరకూ పెరిగితే అంత వరకూ పెంచుతారు. మరి కొందరు 'ఇటాలియన్' శైలిలో గడ్డం పెంచుతారు. కొందరు 'ఫ్రెంచ్ కట్' ఫాలో అవుతారు. ఇలా చాలా రకాలుగా గడ్డం పెంచుతారు. కానీ "భర్తకు గడ్డం ఉండడం అందరు భార్యలూ సహించలేరు" అని ఒక సర్వేలో వెల్లడైంది.

స్మిత్సోనియన్ ఇన్‌స్టిట్యూట్, వాషింగ్టన్‌లో ప్రపంచ రికార్డు సృష్టించిన హేన్స్ లాంగ్ సేత్ అనే వ్యక్తి గడ్డాన్ని భద్రపరిచారు. ఆ గడ్డం పొడవు పదిహేడున్నర అడుగులు. నార్వేకు చెందిన ఆయన 1929 లో మరణించాడు. 1842 లో బ్రోకెన్ కౌంటీలో జన్మించిన జ్యానిస్ దేవ్ రీ అనే ఆవిడకు 1884 లో 14 అంగుళాల పొడవున్న గడ్డం ఉండేది.

మన సినీ ప్రముఖుల్లో కూడా కొందరికి గడ్డం ఉండడం మీరు గమనించే ఉంటారుగా!

'సేకరణ 'రవీంద్ర'

---

న్నంటుతోంది. తెల్సుగా?"

"తెలియ కేం. గేస్ ధర కూడా పెరిగింది మరి. వంట వండడం కూడా తగ్గించేయాలా" అడిగింది వెటకారంగా.

"తొందరపడకే సుందరవదనా! ఆ రోజూ రావొచ్చు. ప్రస్తుతానికి పొదుపుగా వాడితే చాలు. అందుకే చలికాలం గేస్ స్టవ్ మీద వే న్నీళ్లు కాచుకోవడం కట్. అంతగా చన్నీళ్లు పోసుకోలేకపోతే కిరోసిన్ స్టవ్ మీద పెట్టుకోడమే."

"ఆ ఆర్యుల నాటి స్టవ్ బాగుచేసే కంటే చన్నీళ్లు పోసుకోడమే నయం" అంది అరుణ మూతి తిప్పుతూ.

"బా వుందిరా అబ్బాయ్! ధరలు పెరుగుతున్నాయని ఎన్నని మానేసుకుంటారూ?" అంది పార్వతమ్మ మధ్యలో కల్పించుకుని.

"ఇంకా ఏమేమి ఉన్నాయో అన్నీ చెప్పనీయండత్తయ్యా" అంది అరుణ ఉక్రోషంగా.

"సినిమాలు చూడ్డం తగ్గించేయాలి. వీలైతే మానేయాలి. గబ్బు కంపు కొట్టే డొక్కు సినిమా హాల్లో కూడా టిక్కెట్టు ధర ఎనిమిదీ; పదీ అయిపోయింది." కిరణ్ మాట పూర్తి కానేలేదు.

"అలా అన్నిటికీ చూసుకుంటే మనుమల్లా కాదు. శిలా విగ్రహాల్లాగ బతకాలి. శరీరానికి తిండి, నిద్ర ఎంత అవసరమో మనసుకు విజ్ఞానం, వినోదం అంతే అవసరం" అంది అరుణ.

"వాటి కోసం సినిమాలే చూడక్కరలేదు. మంచి పుస్తకాలు చదువుకోవచ్చు. కేరమ్సూ, చదరంగం లాంటి ఇండోర్ గేమ్సు ఆడుకోవచ్చు." ఈ మాటు కిరణ్ మాటలకు పార్వతమ్మ అడ్డొచ్చింది.

"అన్నీ మీ ఇద్దరే మానెయ్యనక్కర్లేదర్రా. వయసులో ఉన్నప్పుడే కొన్ని సరదాలు తీరాలి. మరి.. నేను కూడా ఏవేం చేయాలో చెప్పు" అంది.

"ఎందుకు చెప్పనూ - బియ్యం,పప్పుల ధరలు పెరిగాయి కదా. అంచేత ఏ పూటా వంటలు మిగిలిపోకుండా వండు చాలు."

"అబ్బో! అంత కొలతగా వండాలంటే నా వల్ల కాదు. నా దసలే పెద్ద చెయ్యి." అం దావిడ.

"ఎవరో ఒకరు తింటే ఫర్వా లేదమ్మా. వండేసి వృథాగా పారేస్తే అది 'నేషనల్ వేస్ట్' కింద కొస్తుంది - అధిక జనాభా గల మన దేశం లాంటి దేశంలో ఆహార పదార్థాల్ని పొదుపుగా వాడుకోవాలి."

ఆ మాటకు అరుణ తారా జువ్వలా లేచింది.

"ఆ విషయానికొస్తే అన్నం వృథా చేసేది మీరే - కారేజీ మనిషి తరుచు చెబుతూనే ఉంటుంది కేరేజీలో వదిలేస్తారని. అంచేత ఉదయమే భోంచేసి వెళ్లిపోండి. వేడి వేడిగానూ తినొచ్చు. కేరేజీ మనిషి కిచ్చే పాతిక రూపాయలూ ఆదా చేయనూ వచ్చు. మధ్యాహ్నం ఏ టిఫినో మీ కేంటీన్‌లో తింటే సరిపోతుంది."

ఆ మాటకు భోళ్లున నవ్వాడు కిరణ్.

"మా కేంటీన్‌లో ఒక రోజు టిఫిన్ తింటేనే మూడు రోజులు అన్న పానీయాలు అక్కర్లేకుండా బతికేయవచ్చు. ఇక రోజూ తింటే పొదుపు మాటెలా ఉన్నా నేను ఖర్చయి పోతాను" అన్నాడు.

"ఛా! అవే మాటలురా" అంటూ అక్కడ్నించి వెళ్లటానికి లేచింది పార్వతమ్మ. ఈలోగా శివరామయ్య లోపలి కొచ్చాడు -

"ఏంవిటీ పొద్దున్నే - అత్యవసర సమావేశం" అంటూను.

"రండి రండి. అసలు వ్యక్తిని మిమ్మల్ని

## పేరులోనే ఉన్నది !

మతాన్ని రాజకీయాల నుండి వేరు చేసే బిల్లు ప్రవేశపెట్టి పే ద్దెత్తున లబ్ధి పొందేయాలనుకున్నారు గదా మనం తెలుంగు ప్రధాని. ఆ బిల్లుని బాహాటంగా ఎదుర్కొన్న బి.జే.పి. ప్రతి ఏరుల్లో రామ్‌నాయక్, తన వ్యతిరేకతను పార్లమెంట్ బల్ల గుద్ది వక్కాణించడానికి వీలుగా కాబేలు నభలో దేవుడి పేరుతో బారసాలలు చేయించుకున్న నేతల లెందరని పరిశోధించాడట. ఆయనగారి లెక్క ప్రకారం 50 మంది 'రామ' నాములు, 40 మంది 'కృష్ణ' నాములు నభను పావనం చేస్తున్నారు. ఇరవై ఇద్దరు కాంగి నేతలు, బిజెపి నేతలూ పదహారుగురూ రాముడి పేరు నభ కిద్చారు. మతం పేరుతో లాభపడి పోతేం దంటున్న బీజెపిలో అద్వాని గారితో నహా కేవలం తొమ్మిది మంది కృష్ణ నా మాంకితు లుండగా కాంగీలో 18 మంది ఉన్నారేచ్!

తనకు తానుగా అతి 'లౌకిక' వాదిగా ప్రకటించుకొనే అర్జున్‌సింగ్ తన పేరు దేవుడిదీ కాదని నంబరపడినా బి.జె.పి వారు వదలరు కదా!

'కృష్ణుడు తోడు లేనందున ఇప్పుడు ఈ అర్జునుడికి కురుక్షేత్రంలో పట్టిన గతి చూడండి' అంటూ ఇకిలించేస్తున్నారట. [ఆ మధ్య కురుక్షేత్రలో ఓ మీటింగ్‌లో భజన్‌లాల్ భజనపరులు అర్జున్‌సింగ్‌కు జిల్ల కొట్టేశారు!]

అవున్లూ, పేరు వెనుకనే ముంది అనుకున్నా 'నరసింహావతారం' ధాటిని అంగీకరించాల్సిందే!



వదిలేశాం. దుబారా చేస్తున్న వాళ్లలో మీరూ ఉన్నారుగా మరి'' అంది పార్వతమ్మ ఆయన నుద్దేశించి.

''బావుంది. మధ్య నే నేం దుబారా చేస్తున్నానూ?''

''ఎందుకు లేదూ - రిటైరయ్యాక మరీనూ. ఏం తోచటం లేదని ఎదురింటి అవధాని గారితో సినిమాలకి వెళ్లిపోవటం లేదూ? సినిమా ఖర్చులు తగ్గించేయా లంటున్నాడు అబ్బాయి'' అంటూ కొడుకు వైపు చూసింది.

''అదా.. అదీ... ఆ ఖర్చు అవధానే పెట్టుకుంటాడు అప్పు డప్పుడు'' అన్నాడు శివరామయ్య తడబడుతూ.

''అవు నవును - రెండు మార్లు మీరూ; ఒక మారు ఆయనా తీస్తుంటారు టిక్కెట్లు. ఎవరికి తెలియందీ'' అంటూ నవ్వేసింది.

శివరామయ్యేం మాట్లాడలేదు.

''పోన్లేం దత్తయ్యా - మావయ్య గారు ఉద్యోగం చేసినంత కాలం సినిమా లాట్టే చూసేవారు కా దన్నారుగా. ఇప్పుడు మరి కాలక్షేపం కూడా అవాలిగా'' అంటూ మావగార్ని వెనకేసు కొచ్చింది అరుణ.

''అలా అంటే ఎలా? పొదు పన్నది ఇంట్లో అందరూ చెయ్యాలి'' అంటూ కిరణ్ వంక చూసింది పార్వతమ్మ. నిజాని కామెకూ సినిమా సరదా ఉంది. కానీ ఆయ నొక్కరే చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడం ఆమె కిష్టంలేదు.

''అవు నవును'' అంటూ తల్లికి వంత పాడేడు కిరణ్.

ఈ మారు శివరామయ్యకు చిర్రెత్తు కొచ్చింది.

''సమయ మొచ్చింది కాబట్టి చెబుతున్నాను - ధరలు పెరిగేయనీ; ఖర్చులు పెరుగుతున్నాయనీ తినడం, ఖర్చు పెట్టుకోవడం మానుకుంటామా? మగా డన్నాక సంపాదించాలి. ఖర్చు పెట్టాలి - వీలైతే రెండు చేతులా సంపాదించాలి'' అన్నారు.

''బావుం దండీ - వాణ్ణి లంచాలు కూడా తీసుకోమంటారా'' అంది పార్వతమ్మ.

''నే నేం అలా అనలేదు - సంపాదన పెరిగే మార్గం చూడ మంటున్నాను.''

''ఖాళీగా ఉన్నారు. అదేదో మీరూ చూడరాదూ?''

''ఎందుకు చూట్టం లేదూ? మొన్న మా పెన్షనర్స్ అసోసియేషన్‌లో ఈ సంగతే మాట్లాడితే అందరూ నన్నే సెక్రటరీగా ఎన్నుకున్నారు. పెన్షన్ పెంచమని మేం త్వరలో స్ట్రైక్ కూడా చెయ్యాలనుకుంటున్నాం.'' గొప్పగా చెప్పేడు శివరామయ్య.

''బావుంది! మీ సమ్మె నెవరు పట్టించుకుంటారూ? దాని వల్ల ఉత్పత్తి ఏమైనా ఆగిపోతుందా ఏమన్నానా! పైగా మీకే నష్టం'' అంది పార్వతమ్మ తెలివిగా.

ఈ మారు కిరణ్ కూడా నోరు విప్పేడు.

''మూడేళ్ల క్రితం మేమూ చేశాం అరవై రోజులు స్ట్రైకు - జీతాలు పెంచమని - ఏమైంది? రెండు ఇంక్రిమెంట్లు పారేసింది మా కంపెనీ - సమ్మె వల్ల నష్టపోయింది మూడేళ్లయినా పూడుకోలేదు'' అన్నాడు.

''అలా అని మానుకుంటామా? సమ్మె మన జన్మ హక్కు'' అంటూ లేచేడు శివరామయ్య.

''సర్లెండి! విషయాన్ని అర్థతోప పట్టించేయడంలో మీ తర్వాతే - ముందు వెళ్లి స్నానం చేసి రండి'' అంది పార్వతమ్మ నవ్వుతూ.

''పొదుపు విషయంలో మన కంటే మన కొళాయి వాళ్లు నయం అత్తయ్యా - రోజూ నీళ్లిస్తే వృథా చేస్తారని రెండ్రోజుల కో మారు ఇస్తున్నారు'' అంది అరుణ వంటింటి వైపు నడుస్తూ.

''ఆ మాటకొస్తే నేనూ నీళ్లు పొదుపు చేస్తున్నాను'' అన్నాడు శివరామయ్య.

''రెండు పూటలా స్నానం చేస్తున్నారుగా. ఇంకేం మానేశారు?'' అంది పార్వతమ్మ.

''రోజుకి ఎలా లేదన్నా రెండు గంటలు అవధానితో గడిపి వస్తున్నానా! మ నింట్లో తాగాల్సిన నీళ్లు వాళ్లింట్లో తాగి రోజుకి నాలుగు గ్లాసుల మంచి నీళ్లయినా పొదుపు చేస్తున్నాను కాదా?'' అన్నాడు నవ్వుతూ.

''గొప్పే'' అంటూ వంటింట్లోకి నడిచింది పార్వతమ్మ.

*** *** ***

''అరుణా'' అంటూ ఓ కేక పెట్టేడు కిరణ్ మంచం మీంచే.

పెరట్లో తులసి కోట దగ్గర ముగ్గేస్తున్న అరుణ పరుగున వచ్చింది.

''ఆ ఫేనెవ రాపేశారూ? దోమలు కుట్టి ఛస్తున్నాను. ముందు వెయ్యి'' అన్నాడు కళ్లు విప్పకుండానే.


''బాగానే ఉంది - మీరేగా కరెంటు పొదుపు చేయా లన్నారూ'' అంది అరుణ వచ్చే నవ్వును ఆపుకుంటూ.

''నోర్మూసుకుని ముం దా ఫేను వెయ్యి. నాకు నిద్ర పట్టేదే తెల్లవారు జామున - నీ పొదుపంతా నా దగ్గరే లాగుంది.'' కసురుకున్నాడు.


''బావుంది. న న్నేం చేయమంటారూ - ఈ రోజు నించీ పవర్ కట్‌ట - నిన్న పేపర్లో వేశారుగా'' అంది.

మారు మాట్లాడకుండా దుప్పటీ తీసి కప్పుకుని నాలుగు దొర్లులు దొర్లి; ఆ తర్వాత కరెంటొచ్చాక ఆరున్నర నించీ ఏడున్నర వరకూ గుర్రుపెట్టి నిద్రపోయేడు.

''మొత్తం మీద బాగానే ఉంది మీ కరెంటు



## ఆహా ! బొద్దింకలు !



**బొ**ద్దింకలతో బోరెత్తి పోతున్నారూ? డి.డి.టి., బెయిగాన్ స్ప్రే, ఎండ్రిన్ లాంటి పురుగుల మందులూ ఇలా ఎన్నో విషాలను గుమ్మరించినా బొద్దింకల పీడ విరగడ కావడం లేదా? ప్చ్! చింతిల్ల కండి. మీ కో ఐడియా! మిమ్మల్నింతగా చికాకు పెట్టేసిన బొద్దింకల్ని మాత్రం ఊరికే వదల నక్కర లేదండోయ్.

కాస్త మెళుకువ చూపి బొద్దింకలను ధాం! ధాం!న పట్టేసుకుని నీళ్లలో ముంచి కడిగేసి చక్కగా నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని వేడి వేడిగా కరకర లాడించేయండి. ఆ రుచి అద్భుత మట. రుచి తెలిసిన వా ళ్లుంటే బొద్దింక లన్నీ ప్రాణ భయంతో ఏ కొండ కోనలలోకో పారిపోక తప్పదు గదూ!

ఇన్నాళ్లకులా వంటింట్లో బొద్దింక కనబడితే అవమానపడక్కరలేదు. 'ఆహా! ఏమి నా భాగ్యం! ఇక కూరగాయ లేమన్నా 'సమన్య లేదుగా'' అని ఇల్లాలు సంబరపడిపోవచ్చుట. ఎందు కిదంతా అంటే:

తూర్పు దేశాల్లో తినదగు కీటకాల అధ్యయనం ఎంటోమోఫాజి *[entomophagy]* పరిశోధనలలో కొన్ని కీటకాల్లో 60 నుంచి 70 శాతం ప్రొటీన్లు ఆవు మాంసం, సోయాబీన్స్‌లను మించిన కాలరీలు, ఇంకా విటమిన్లు, ధాతువులూ పుష్కలంగా ఉన్నాయట. ఇదివరకే ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాలలో కొన్ని ప్రాంతాల వారు, కీటకాల రుచి తెలిసి చక్కగా స్వాహా చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు తూర్పు వారు అవి బలవర్ధకమైనవి కూడా అని చెప్పేశారు కాబట్టి - 'బొద్దింకలూ బహు పరాక్!'

పొదుపు'' కాఫీ ఇస్తూ అరుణ అన్న మాటలకి తల తిప్పేసుకుని మాట మార్చేశాడు కిరణ్.

రెండో రోజు సరిగ్గా ఆఫీసుకు బయల్దేరే సమయంలో ఓ చీటీ తీసుకొచ్చి అతని చొక్కా జేబులో పెట్టింది అరుణ.

"ఏఁవిటిదీ'' అన్నాడు చీటీ తీసి చూస్తూ.

"ఈ రోజు వంట మధ్యలో గేస్ అయిపోయింది. నానా తంటాలూ పడి అయిందనిపించాం - రెండు సిలెండర్లుంటే గేసు దుబారా చేస్తామని స్పేర్‌కి అప్లయ్ చేయలేదుగా - వచ్చేటప్పుడు ఓ కిరోసిన్ స్టవ్ కొత్తది కొనుక్కురండి. అందుకే ఆ చీటీ'' అంది.

"గేసు తెచ్చే కుర్రాడి కో అయిదు రూపాయలిస్తే వాడే ఇస్తాడు సిలెండరు - దాని కోసం ఇప్పుడు స్టవ్ ఎక్కడ కొనగలం'' అన్నాడు విసుగ్గా.

"పొదుపు చేయమంటారుగా.ఆ అయిదూ మీరే ఇవ్వండి'' అంది అరుణ తెలివిగా.

వినుక్కుంటూనే వర్కు తీశాడు కిరణ్.

*** *** ***

**మ**ధ్యాహ్నం మూడు గంటలకి కేంటీన్‌లో జగన్నాథం కలిశాడు.

"విజయశాంతి కొత్త సినిమా ఈ రోజే వచ్చింది గురూ! కష్టపడి అడ్వాన్స్ టిక్కెట్లు తెప్పిస్తే రిజర్వేషన్ దొరికిందని రేపటి ప్రయాణాలన్ని ఈ రోజుకే మార్చుకున్నారు మా అత్తగారూ, మామగారూ. ఇప్పుడే ఫోన్ చేశారు - సెండాఫ్‌లూ, రిసీవ్ చేసుకోవడాలూ మా ఇంట్లో తప్పవు గదా! అంచేత ప్రోగ్రాం కేన్సిల్ అయింది'' అంటూ ఆస్తుల్ని కోల్పోయిన వాడిలా ముఖం పెట్టేడు.

"నాలుగు టిక్కె ట్లున్నాయి ఫస్ట్ షోకి. నీ క్కావాలంటే చెప్పు - నీ ఫేవ్ చిరంజీవే హీరో. నీ కొద్దంటే ఆ భీమారావ్ కిచ్చేస్తాను - గద్దలా కాసుక్కూచున్నాడు కూడా'' అన్నాడు తిరిగి.

కిరణ్ ఆలోచించా డో క్షణం. విజయశాంతి అంటే అరుణకి ఇష్టం. కొత్త సినిమా అంటే మరింత సంతోషిస్తుంది - ఆ మాటకొస్తే తనకీ ఆ హీరో అంటే ఇష్టమే. ఇంట్లో నలుగురూ కల్సి సినిమా కెళ్లి ఎన్నాళ్లయిందో! అందరూ సంతోషిస్తారు. కానీ డబ్బో?

"ఆలోచించకు. సర్దాగా వెళ్లిరండి'' అంటూ టిక్కెట్లు జేబులో పెట్టేడు.

రోజూ కంటే అరగంట ముందొచ్చి విషయం చెప్పడంతో అరుణ, పార్వతమ్మా విడివిడిగానూ; జంటగానూ ఆశ్చర్యపోయేరు - ఆ తర్వాత ఆనందించారు.

ఆ మరుక్షణం నించీ పనులు చకచకా జరిగిపోయేయి. అవధాని గారింటికి కబురంపి పిలిపిస్తే అందరికంటే ముందుగానే తయారైపోయేడు శివరామయ్య.

ఆటోల్లో ప్రయాణం; ఏసీ హాలూ; కుషన్ కుర్చీలు; కొత్త సినిమా అరుగంటలాటా - మొత్తానికి ముగ్గురి ముఖాల్లోనూ ఎప్పుడూ చూడనంత ఆనందాన్ని చూశాడు కిరణ్.

సినిమా కూడా బాగుంది - అశ్లీల చిత్రాల మధ్య మణిపూసలా ఉంది. ఆ విషయమే అన్నారు పార్వతమ్మ, శివరామయ్య ఇంటి కొచ్చేక.

భోజనా లయ్యాక రాత్రి భర్త పక్కన పడుకుని; "ఏ కళనున్నారో శ్రీవారి కీ రోజు పొదుపు గుర్తుకు రాలేదు ఆశ్చర్యమే'' అంది అరుణ దెప్పికోలుగా.

వినీ విననట్లుగా ఊరుకున్నాడు కిరణ్.

"ఆటోలూ.. డ్రింకులూ; టిక్కెట్లూ.. చాలానే అయి ఉండాలే.. ఏఁవిటో సంగతి'' అంది తిరిగి.

అంతా విని; ఓ చిన్న నవ్వు నవ్వి -

"మనవి మధ్యతరగతి జీవితాలు అరుణా! ఒక్కొక్కప్పుడు కనీస కోర్కెలు కూడా తీరని పరిస్థితి ఏర్పడుతుంది - అయినా బైటపడలేం. పెరిగే ధరలకూ - పెరగని జీతాలకూ ఎప్పుడూ పొంతన కుదరదు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అటువంటప్పుడు సర్దుబాటు తప్పనిసరి అవుతుంది - అప్పుడే పొదుపు గుర్తుకొస్తుంది - కానీ.. తిండి, నిద్ర, బట్ట, నీడ ఎంత అవసరమో మనిషికి సుఖ సంతోషాలూ అంతే అవసరం. అవును కదా?'' అంటూ ఆమెకు దగ్గరకు తీసుకున్నాడు -

ఆశ్చర్యంగా అతని వంక చూసిం దామె. ఆ మాటల వెనుక నుండే అంతరార్థం అవగతమైంది.

"నిజమే!'' అంటూ అతని గుండెలపై చేయి వేసి హత్తుకుపోయింది.

